# ప్రజాశక్తి

మంగళవారం 24 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

# మూడో రోజూ భూప్రకంపనలు

- ఒకేరోజు మూడు సార్లు కంపించిన భూమి
- నెర్రెలిచ్చిన గోడలు
- ఇళ్ల నుంచి బయటకు వచ్చిన ప్రజలు

ఆలయ ప్రహరీపై ఏర్పడిన నెర్రెలు

**ప్రజాశక్తి-ముండ్లమూరు**

ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో మూడో రోజూ మూడు సార్లు భూప్రకంపనలు వచ్చాయి. దీంతో ప్రజలు భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వాయువ్య దిశ నుంచి ఆగ్నేయ దిశ వైపుగా ప్రకంపనలు వస్తున్నట్లుగా ప్రజలు చెబుతున్నారు. గత పదేళ్ల కాలంలో భూప్రకంపనలు రావడం ఇది తొమ్మిదో సారి.గతంలో 2002, 2004, 2022, 2023లో భూప్రకంపనలు వచ్చాయి. ఇప్పుడు వరుసగా మూడో రోజుల పాటు వచ్చాయి. తొలుత శనివారం ఉదయం 10.30 గంటలకు భూమి మూడు సెకండ్ల పాటు పెద్దశబ్దంతో కంపించింది. ఇళ్లలోని సామగ్రి కిందపడి పోయింది. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనల తీవ్రతకు గ్రామంలోని పాఠశాల, పోలేరమ్మ గుడి ప్రహరీలకు బీటలు వచ్చాయి. అదేవిధంగా ఆదివారం ఉదయం 10.30 గంటలకు పలు గ్రామాల్లో స్వల్పంగా భూమి కనిపించింది. సోమవారం ఉదయం 10.24 గంటలకు భూమి స్వల్పంగా కపించింది. అదేవిధంగా రాత్రి 8.10 గంటలు, 8.15 గంటలకు పెద్ద శబ్దంతో భూమి కంపించింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మండల పరిధిలోని ఈదర, భీమవరం, ఉమామహేశ్వరపురం. వేముల, వేముల బండ, ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్ల మూరు, సింగనపాలెం, చంద్రగిరి, వేంపాడు. పోలవరం, శంకరాపురం గ్రామాల్లో భూమి కంపించింది. అధికారులు స్పందించి పరిశోధనలు జరిపించి భూప్రకంపనలు రావడానికి గల కారణాలను కనిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పోలేరమ్మ ఆలయ గోడపై ఏర్పడిన నెర్రెలు

## ముండ్లమూరు ప్రాంతం..

# భూకంపాల జోన్‌గా మారనుందా..?

- వరుసగా మూడు రోజుల పాటు భూప్రకంపనలు
- తక్షణ అధ్యయనానికి మంత్రుల ఆదేశం

**ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో**

ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు మండలాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముండ్లమూరు మండలంలో వరుసగా మూడు రోజులపాటు ప్రకంపనలు కనిపించాయి. శని,ఆది,సోమవారాల్లో భూమి కంపించడంతో జనం ఇళ్లలోనుంచి బయటకు పరుగులు తీశారు. సామాన్లు కూడా కిందపడ్డాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. ముండ్లమూరు మండలంలో ఇటీవల కాలంలో ఎక్కువగా భూమి కంపిస్తోంది. 2002, 2004, 2022, 2023లో భూమి కంపించింది. మొత్తం మీద తొమ్మిది సార్లు ఇక్కడ ప్రకంపనలు వచ్చాయి. వినుకొండ వైపు నుంచి మొదలై తాళ్లూరు మండలం వరకూ ప్రకంపనలు వెళుతున్నాయని స్థానికులు గుర్తించారు. కురిచేడు మండలంలోనూ స్వల్పంగా ప్రకంపనలు కనిపించాయి. వీటి తీవ్రత చూస్తుంటే ముండ్లమూరు ప్రాంతం రానున్న కాలంలో భూకంపాల జోన్‌గా మారుతుందా? అనే ఆందోళన తప్పడం లేదు. పదేపదే కంపిస్తే దాని గురించి లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంది. భూమి పొరల్లో వచ్చే మార్పులు,సర్దుబాట్ల వల్లనే భూమి కంపిస్తుంది. ఇది సహజంగా తెలిసిన విషయం. అయితే ఎక్కువగా ఈ ప్రాంతంలో భూమి పొరల్లో సర్దుబాటు ఎందుకు జరుగుతోంది? భూమి ఎందుకు కంపిస్తోందన్న కోణంలో ఇపుడు అధ్యయనం చేయాల్సి ఉంది. భూమి లోపల పరిస్థితి ఏమిటనేది తేల్చాలి. అందుకు సంబంధించిన శాఖలు అప్రమత్తం కావాల్సి ఉంది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి కలెక్టర్ అన్సారియాతో ఇప్పటికే మాట్లాడారు. భూప్రకంపనలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికిప్పుడు అధ్యయనం చేసే యంత్రాంగం జిల్లాలో లేదు. సాంకేతిక పరికరాలు ఉండాలి. ఈప్రాంతంలో క్వారీలు లేవు. తవ్వకాలు కూడా లేవు. గుండ్లకమ్మ కురిచేడు, ముండ్ల మూరు మండలాలనుంచే వెళుతుంది.చిలకలేరు కూడా ఈ మండలంలోనే ఉంది. నీటిలభ్యత ప్రాంతంగా ఉంది. సాగర్ కాలువలూ ఉన్నాయి. మెట్టప్రాంతంగా కూడా లేదు. వాతావరణం లోనూ పెద్దగా మార్పులు ▶ 2లో

# రైతు ఉద్యమాలపై అణచివేతను ఆపండి

- జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ కాపాడాలి
- ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య
- కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రైతు ఉద్యమాలపై అణచివేతను ఆపాలని, కొత్త అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీని రద్దు చేయాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. నోయిడా – గ్రేటర్ నోయిడా రైతులను లక్సర్ జైలు నుంచి విడుదల చేయాలని ఆయన కోరారు. రైతు ఉద్యమాలపై అణచివేతను ఆపాలని, కొత్త అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీని రద్దు చేయాలని, కోరుతూ కలెక్టరేట్ వద్ద జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత కొత్త అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీకి సంబంధించిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతి బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ ఎన్‌డిఎ–3 నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీని ఉపసంహరించుకోవాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న రైతు సంఘాలు, వేదికలతో చర్చలు, రైతులతో సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా సూచించినట్లు తెలిపారు. 2021 డిసెంబర్ 9న సంయుక్త కిసాన్ మోర్చాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఎన్‌డిఎ–2 ప్రభుత్వం నిర్లజ్జగా ఉల్లంఘించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంఘాలతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేరన్నారు. శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తుంటే రైతులపై టియర్ గ్యాస్ షెల్లింగ్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ ఫిరంగులు ఉపయోగించారన్నారు. వందలాది మంది రైతులను జైళ్లలో పెట్టారన్నారు. పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా–గ్రేటర్ నోయిడాలోని శంబు ఖనూరి సరిహద్దుల్లో రైతుల పోరాటాలను క్రూరంగా అణిచి వేసేందుకు గట్టి ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం మూడు వ్యవసాయ చట్టాల బ్యాక్‌డోర్‌లో అనుమతించడానికి కార్పొరేట్ ఎజెండా వ్యూహంలో భాగమన్నారు. పంజాబ్ హర్యానాలోని ఎపిఎంసి మార్కెట్‌లలో సేకరణను అడ్డుకోవడానికి గత రెండేళ్లలో చేస్తున్న ప్రయత్నాలు, ఆహార సబ్సిడీపై నగదు బదిలీని ప్రోత్సహించడం ద్వారా ఎఫ్‌సిఐను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఆహార సబ్సిడీని రూ.60,470 కోట్లు, ఎరువుల సబ్సిడీ రూ. 62,445 కోట్లు గత మూడు సంవత్సరాలలో దేశంలోని పరిమిత ఎంఎస్‌పి ఆహార భద్రత వ్యవస్థపై కార్పొరేట్ దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం ▶ 3లో

కల్లంలో ఎండబెట్టిన మిర్చి

# దిగజారుతున్న మిర్చి ధరలు

- తెగుళ్లతో తగ్గిన దిగుబడి
- నష్టాల బాటలో రైతులు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

మిర్చి ధర రోజరోజుకూ దిగజారుతోంది. పంట చేతికొచ్చే సమయానికి ధరలు దిగజారుతుండటంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం మిర్చి కోతలు ముమ్మరంగా మొదలయ్యాయి. ఈ ఏడాది మిర్చి పంటలకు వాతావరణం కలిసి రావడంతో పంట దిగుబడి బాగా వస్తుందని రైతులు అంచనా వేస్తున్నారు. పంటకు తెగుళ్లు సోకడంతో రైతుల ఆశలు అడియాశలయ్యాయి. ఎకరానికి పది క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చేలా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి మాత్రం ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకూ పెట్టినట్లు పేర్కొంటున్నారు. పెద్దదోర్నాల మండలంలో ఈ ఏడాది ఐదు వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. తోటలను ఆరుగాల కష్టించి కంటికి రెప్పలా కాపాడుకున్నారు.

**మిర్చి ధర దిగాలు..**

మిర్చి పంట దిగుబడి వచ్చే సమయంలో ధర తగ్గడంతో రైతులు దిగాలు పడుతున్నారు. గతంలో మిర్చి ధర రకాన్ని బట్టి క్వింటా రూ.20 వేల నుంచి రూ.25 వేలు ఉంది. ప్రస్తుతం ఆర్మూర్ మిర్చి ధర మార్కెట్‌లో క్వింటా రూ.9 వేల నుంచి రూ. 11 వేల వరకు పలుకుతోంది. బ్యాడ్జీ ధర రూ.9 వేల నుంచి రూ.11 వేలు, తేజ ధర రూ.10 వేల నుంచి రూ.13 వేలు, 341 రకం ▶ 3లో

## ముండ్లమూరు ప్రాంతం.. భూకంపాల జోన్‌గా మారనుందా..?

(మొదటి పేజీ తరువాయి)

లేవు. భూ ప్రకంపనలకు కారణాలు ఏమిటన్నదీ చూడాలి. క్వారీలు ఎక్కువగా ఉన్న చీమకుర్తిలోనూ ఇటీవల కాలంలో భూప్రకంపనలు కనిపించ లేదు. ముండ్లమూరుకు పడమరవైపున నల్లరాళ్ల ప్రాంతం ఉంది. ఏనెలుగా ఈ ప్రాంతాన్ని పిలుస్తారు. ఇది ఇక్కడ నుంచి తాళ్లూరు మండలం వరకూ ఉంది. అడుగున నల్లరాళ్లు పొరలు ఉన్నాయి.నేలపైనా పెద్దపెద్ద నల్లరాళ్లు గుట్టలుగా ఉన్నాయి. వాటి ప్రభావమేమైనా ఈ ప్రకంపనలపై ఉంటుందా? అనేదీ అధ్యయనం చేయాలి. ఏదేమైనా భూకంపనులు ఆందోళనలు కలిగిస్తున్నాయి. తక్షణం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. కారణాలను తేల్చాలి.అపుడు ఏం చేయాలనే దానికి కూడా పరిష్కారం దొరుకుతుంది.

## వృద్ధులకు దుస్తులు అందజేత

వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

ఏకేఎన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి రామారావు, ఎండ్లూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ అట్లూరి బంగారుల మాతృమూర్తి కీ.శే. అట్లూరి కోటిలింగమ్మ 21వ వర్ధంతి సందర్భంగా ఎండ్లూరు అరుంధతి నగర్‌లోని అంబేద్కర్, జగజ్జీవన్ రామ్‌ల విగ్రహాల ప్రాంగణంలో సోమవారం 60 మంది వృద్ధులకు దుస్తులు, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. బహుజన రచయిత, సమాజ సేవకులు అట్లూరి రామారావు అధ్యక్షత వహించగా కీ.శే.అట్లూరి కోటిలింగమ్మ మనవడైన ఎన్నారై అట్లూరి సుష్మానంద్ ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు టి ఆల్ఫ్రెడ్, దైవ సేవకులు గుంటూరి కోటేశ్వరరావు, ఎం నాగేశ్వరరెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు అన్నంగి సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి కందుకూరి కాంతమ్మ, సోషల్ వర్కర్ అట్లూరి ఆదిశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్త కే పద్మావతి, అరుంధతివాడ పెద్దలు త ది త ర ు లు పాల్గొన్నారు.

**WANTED TEACHING STAFF**

**SHAIDA MOULA LAW COLLEGE**

Kurchedu Road, SM Nagar, Darsi - 523247
Prakasam (Dt), Cell : 9848985128, 9603994212

**Faculty** : Application are invited from the eligible Candidates for the the Posts of
1) Principal - LLB, LLM, Ph.d
2) Assitant Professor in Law ( LLB, LLM)
3) Assitant Professor in Non Law ( M.Com, MBA,ENGLISH,TELUGU)

**Qualification as per AKU & BCI Norms**
**Submit Bio data along with passport size photo within 5 days to above mentioned address.**

**Secretary/ Correspondent**

**IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : BAPATLA**

**I.P. No. 23/2024**

Between:
Gajjala Sudhakar Rao ...Petitioner
AND
Bangaru Ravi Chandra and5others .......Respondents.

1.Bangaru Ravi Chandra
S/o. Sankara Rao, R/o. 45-16-8, Thadithota, Chandana Market, Rajahmundry, East Godavari District.
2. Devarakonda Syam,
S/o. Poorna Chandra Rao R/o. 1-11-518, 5th Ward, Uppalavari Street, Bapatla.
3. Mogili Srinivasa Rao,
S/o. Koteswara Rao, R/o. Door No. 7-50, Stuvartupuram Village, Bapatla Mandal.
4. Marapala Venkateswarlu Reddy, S/o. Ankireddy, R/o. Door No. 10-2/1, Kothakavurivaripalem Village, Chirala Mandal,
5. Devarapalli Raghavendra, S/o. Siva Prasad, R/o. 1-13-57/1, Putta Bazaar, Rama Krishnapuram, Bapatla.
6. The Official Receiver, Guntur, District Court Premises, Guntur

పై నెంబర్ పిటీషన్ లో పిటిషనర్ అయిన గజ్జల సుధాకర్ రావు తండ్రి రాజారావు, రేస్పాండెంట్స్ దగ్గర అప్పులు తీసుకుని యున్నారు. ఆ అప్పులు తీర్చలేక పై కోర్టు లో డేటర్ ఐ.పి (అనగా దివాళా పిటీషన్) దాఖలు చేసుకుని ఉన్నారు. ఇంకా ఎవరైనా పిటిషనర్‌కు అప్పులు ఇచ్చియున్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది.07-01-2025 న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీయెక్క ఆక్షే పణలు తెలుపు కోవలెను. లేనిచో పిటీషనర్ కోరిన విధముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసేదరు.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //**

**వాయిదా తేదీ : 07-01-2025**

**ఇట్లు,**
**ఎస్.రవీంద్రబాబు,**
**నాయ్యవాది, బాపట్ల.**
**సెల్: 9440110161.**

**మహారాజ శ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో సత్తెనపల్లి**

**H.M.O.P no.151/2023**

బిట్వీన్ :
కోటపాటి వీర బ్రహ్మం ... పిటిషనర్
Vs
కోటపాటి మహేశ్వరి ... రెస్పాండెంట్

To,
కోటపాటి మహేశ్వరి, భర్త కోటపాటి వీర బ్రహ్మం.
తండ్రి సదాశివుని శ్రీనివాసరావు,
Ro వంకాయలపాడు గ్రామం ఇంకొల్లు మండలం,
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

పై నెంబరు కేసులో లో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 06-01-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 06-01-2024

**బి.ఎల్. చిన్నయ్య**
**పిటిషనర్ తరుపు న్యాయవాది**
**సత్తెనపల్లి.**
**సెల్: 9848771757**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No: 55/2021**

Between:
బైరపునేని నాగరాజ ....వాది
Vs
పాతూరి రామారావు వగైరాలు .....ప్రతివాదులు

**To**
**R9)** వీరగంధం అనిత W/o శేఖర్,
బసవన్నపాలెం (గ్రామం) మరియు (పోస్టు),
మద్దిపాడు (మండలం), ప్రకాశం ( జిల్లా)
ఒంగోలు డి.ఎం.సి **(9 వ రెస్పాండెంట్)**

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన పాతూరి రామారావు దావా పెండింగులో ఉండగా చని పోయినందున ఆయనకు కుమార్తె/ వారసురాలైన మిమ్ములను మిగతా వారసులతోపాటు ఐ.ఏ.నెం 1942/2024 నంబరున Order 22 Rule 4 C.P.C ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషను లో 9వ రెస్పాండెంట్ గా చూపబడిన మీరు, అటులనే ఐ.ఏ నెం 1941/2024 నంబరున Order 22 Rule 9 C.P.C ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాది వారసులను ఈ ధావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు ఎబేట్ మెంట్ ఆర్డర్ ను సెట్-ఎ సైడ్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన పిటిషన్‌లో 9వ రెస్పాండెంట్ గా చూపబడిన మీరు మరియు ఐ. ఏ. నెం 1940/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ -ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషను లో జరిగిన ఆలస్యమును మన్నించమనుకోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబరు పిటీషను లోను తొమ్మిదవ రెస్పాండెంట్ గా చూపబడిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనుక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 31-01-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసియున్నందున పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనుల తెలుపవలెను. లేనియెడల మీపరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా మీకు తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి :**
**తేది : 23-12-2024** ఇట్లు
**D.హయగ్రీవాచారి**
**అడ్వకేట్,**
**అద్దంకి, బాపట్ల జిల్లా**
**సెల్ : 9885874645**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No: 55/2021**

Between:
బైరపునేని నాగరాజ .... వాది
Vs
పాతూరి రామారావు వగైరాలు .....ప్రతివాదులు

**To**
**R10)** బోడపాటి స్వప్న
w/o శ్రీనివాసరావు , బొమ్మనంపాడు (గ్రామం)
మరియు (పోస్టు),అద్దంకి (మండలం),
బాపట్ల ( జిల్లా) అద్దంకి డి.ఎం.సి
**(10 వ రెస్పాండెంట్)**

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన పాతూరి రామారావు దావా పెండింగులో ఉండగా చనిపోయి నందున ఆయనకు కుమార్తె/ వారసురాలైన మిమ్ము లను మిగతా వారసులతోపాటు ఐ.ఏ.నెం 1942/2024 నంబరున Order 22 Rule 4 C.P.C ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషను లో 10వ రెస్పాండెంట్ గా చూపబడిన మీరు, అటులనే ఐ.ఏ నెం 1941/2024 నంబరున Order 22 Rule 9 C.P.C ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాది వారసులను ఈ ధావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబేట్ మెంట్ ఆర్డర్ ను సెట్ -ఎ సైడ్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన పిటిషన్ లో 10 వ రెస్పాండెంట్ గా చూపబడిన మీరు మరియు ఐ.ఏ.నెం:1940/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్- ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయ వలసిన పిటిషనులో జరిగిన ఆలస్యమును మన్నించ మనుకోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబరు పిటీషను లోను 10వ రెస్పాండెంట్ గా చూపబడిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిన ప్పటికీ తీసుకొనుక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతర ములు ఉన్న యెడల 31-01-2025 న ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసి యున్నందున పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనుల తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి :**
**తేది : 23-12-2024** ఇట్లు
**D.హయగ్రీవాచారి**
**అడ్వకేట్,**
**అద్దంకి, బాపట్ల జిల్లా**
**సెల్ : 9885874645**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No: 69/2022**

Between :
ఈదర సురేంద్ర ....... వాది
Vs
మట్టుపల్లి డేవిడ్ .......ప్రతివాది

***To***
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామం మరియు పోస్ట్, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదియైన మీరు సదరు దావాలో దావా నమనులు అటులనే సదురు దావాతో పాటు దాఖలు చేసుకొనబడిన I.A.No: 338/2022 నంబరు నందు చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషన్ నందు ORDER 38 RULE -5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమును మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 08-01-2025 కి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీకు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలము గా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి** ఇట్లు
**21-12-2024** **పంచాగ్నుల రమేష్**
**అడ్వకేట్, అద్దంకి బాపట్ల జిల్లా.**
**సెల్ : 99487 88290**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No: 243/2022**

Between :
సాదు ఇస్మాయిల్ .......వాది
Vs
మట్టుపల్లి డేవిడ్ .......ప్రతివాది

***To***
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామం మరియు పోస్ట్, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదియైన మీరు సదరు దావాలో దావా నమనులు అటులనే సదురు దావాతో పాటు దాఖలు చేసుకొనబడిన I.A. No: 393/2022 నంబరు నందు చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషన్ నందు ORDER 38 RULE -5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమునలు మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 31-01-2025 కి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి** ఇట్లు
**21-12-2024** **పంచాగ్నుల రమేష్**
**అడ్వకేట్, అద్దంకి బాపట్ల జిల్లా.**
**సెల్ : 99487 88290**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No:98/2022**

Between :
గర్నెపూడి కిరణ్ ....వాది
Vs
మట్టుపల్లి డేవిడ్ ....ప్రతివాది

***To***
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామం మరియు పోస్ట్, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదియైన మీరు సదరు దావాలో దావా,సమనులు అటులనే సదురు దావాతో పాటు దాఖలు చేసుకొనబడిన I.A.No: 457/2022 నంబరు నందు చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషన్ నందు ORDER 38 RULE-5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమునలు మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 31-01-2025 కి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి** ఇట్లు
**21-12-2024** **పంచాగ్నుల రమేష్**
**అడ్వకేట్, అద్దంకి బాపట్ల జిల్లా.**
**సెల్ : 99487 88290**

**మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో**

**O.S. No:90/2022**

Between :
నూతలపాటి ఆంధ్రియ .......వాది
Vs
మట్టుపల్లి డేవిడ్ .......ప్రతివాది

***To***
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామం మరియు పోస్ట్, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదియైన మీరు సదరు దావాలో దావా నమనులు అటులనే సదురు దావాతో పాటు దాఖలు చేసుకొనబడిన I.A. No :433/2022 నంబరు నందు చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషన్ నందు ORDER 38 RULE -5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమునలు మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 31-01-2025 కి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**అద్దంకి** ఇట్లు
**21-12-2024** **పంచాగ్నుల రమేష్**
**అడ్వకేట్, అద్దంకి బాపట్ల జిల్లా.**
**సెల్ : 99487 88290**

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

## అమృతలూరు-గూడవల్లి రహదారికి మరమ్మతులు

**ప్రజాశక్తి-అమృతలూరు**

అమృతలూరు నుంచి గూడవల్లి, పాంచాలవరం వరకు నిర్మించనున్న రోడ్డు పనులు ప్రారంభించారు. రూ.18.5 కోట్ల నిధులతో ప్యాచ్ వర్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని బాపట్ల ఆర్అండ్బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ అరుణ కుమారి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ పనులను అత్యంత వేగంగా జరిపించి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మరో ప్రక్క తెనాలి నుంచి చెరుకుపల్లి వరకు వచ్చే రహదారి పనులు కూడా ప్రారంభించామన్నారు. ప్రస్తుతం కూచిపూడి నుంచి పెదపూడి మధ్యలో ప్యాచ్ వర్క్ పనులు జరుగుతున్నట్లు ఆమె వివరించారు. గత ఐదు ఏళ్ళుగా అధ్వాన స్థితికి చేరిన రహదారి పనులను ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరిచి ప్రజల సమస్యకు పరిష్కారాన్ని చూపిందన్నారు. వీటితోపాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న రహదారులను కూడా అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెరుకుపల్లి ఏవో టి.బాలాజీ గంగాధర్ అన్నారు. సోమవారం చెరుకుపల్లి మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు ముగిశాయి. బాల బాలికల్లో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ప్రకాశం జిల్లా విజయం సాధించింది. అండర్ 19 విభాగంలో ప్రకాశం బాలురు, బాలికల విభాగంలో వైజాగ్ విజయం కైవసం చేసుకున్నాయి. క్యారమ్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయి లో పోటాపోటీగా సాగాయి. అండర్ 14 బాలురు విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన వి.జీవన్ కుమార్, జి. రాజేష్, వైజాగ్‌కు చెందిన జె.నిషాల్, పి.నరసింహ (కడప) నిలిచారు. బాలికల విభాగంలో కే సోనీ (ప్రకాశం), హిమశ్రీ (గుంటూరు), బి వెంకటేశ్వరమ్మ (ప్రకాశం), ఐ.మృదుల (వైజాగ్), అండర్ 17 బాలురు విభాగంలో కే చందు (ప్రకాశం), కే సిద్దు (ప్రకాశం), కే వెంకట సాయి కుమార్ (ప్రకాశం), స్టీఫెన్ పాల్ (గుంటూరు), బాలికల విభాగంలో టి గంగోత్రి (ప్రకాశం), ఎస్.కె మోబీరా (ప్రకాశం), ఎస్.కె జస్ఫీనా (నెల్లూరు), కె అజన్య (ప్రకాశం), అండర్ 19 బాలుర విభాగంలో ఎస్కే మస్తాన్ (ప్రకాశం), పి పవన్ కుమార్ (ప్రకాశం), టి అశోక్ (ప్రకాశం), బి యనోజ్ (గుంటూరు), బాలికల విభాగంలో ఎస్ ప్రియదర్శిని (వైజాగ్), కే హరిత (నెల్లూరు), జి దీరిక (వైజాగ్), ఈ మహి (నెల్లూరు) నిలిచారు. ఈ క్యారమ్స్ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు మెడల్స్‌ను అందజేశారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివిఎస్ ప్రసాద్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అజీర బేగం, వై.శ్రీను, ఎస్ టి ప్రసాద్, సిహెచ్ హజరత్తయ్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంస్మరణ సభను జయప్రదం చేయాలి

**ప్రజాశక్తి-మార్టూరు**

పౌర హక్కుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎన్‌వి నరసింహారావు సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి శిఖరం చిన్న కోరారు. మార్టూరులో పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌వి నరసింహారావు సుదీర్ఘంగా కమ్యూనిస్టు భావజాలంతోటి గుంటూరు జిల్లా ఫిరంగిపురం ప్రాంతంలో పనిచేశాడన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాల్లో పాల్గొన్నాడని తెలిపారు. 1959లో విద్యాశాఖలో అతి చిన్న స్థాయి ఉద్యోగిగా ప్రవేశించి, మెట్టు మెట్టు ఎక్కుతూ మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా నిరంతరం పనిచేశాడని కొనియాడారు. అటవీ సంపద ఆదివాసీల హక్కని, అడవి సంపద అనుభవించే హక్కు వారికే ఉన్నదని నిరంతరం ఆయన పోరాటం చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీన నరసింహారావు గారిని ఘనంగా స్మరించుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు విజయ్ కుమార్, శేషు బాబు, బొల్లాపల్లి బెన్ని బాబు, నిస్సి దేవానంద్ బెనహర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉద్యమాలపై అణచివేతను ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ప్రధాని నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనాలను అందిస్తోందన్నారు. రైతు సంఘాలతో చర్చలు జరిపి, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలని, నోయిడా - గ్రేటర్ నోయిడా రైతు లందరినీ లక్సర్ జైలు నుంచి విడుదల చేయాలన్నారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. అన్ని రైతు సంస్థలతో చర్చలు జరపాలన్నారు. 2021 డిసెంబర్ 9 నాటి లేఖలో అంగీకరించిన విధంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రైతులలో అవగాహన కలిగించి భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమారెడ్డి, వీరారెడ్డి, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారావు, ఎఐటియుసి జిల్లా నాయకుడు ఎన్‌డి. సర్దార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రసంగించారు. అనంతరం ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్, సిఐటియు ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ప్రజా సంఘాల నాయకులు పిన్నిక శ్రీను, లెనిన్, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-కంభం రూరల్**

కారు ఢీకొనడంతో మోటార్ బైక్‌పై వెళ్తున్న ఆర్పీఎం చర్చి పాస్టర్ వి.మరియదాసు మృతిచెందారు. ఈ సంఘటన కందులాపురం సెంటర్లో సోమవారం జరిగింది. మార్కాపురం సమీపంలోని సిద్ధాయపాలెంకు చెందిన మరియదాసు నాలుగేళ్ల నుంచి కంభం ఆర్‌పిఎం చర్చిలో పాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొంది. గాయపడిన మరియదాసుకు కంభం ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. కంభం ఎస్ఐ బి.నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూదరులు అరెస్టు

**ప్రజాశక్తి-బల్లికురవ**

మండలంలోని కొనిదెల శివారు పొలాలలో పేకాట శిబిరంపై ఎస్ఐ జీవి చౌదరి తన సిబ్బందితో దాడి చేసి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.9,070 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మాజీ సర్పంచి గోవింద్ మృతి

**ప్రజాశక్తి-బల్లికురవ**

మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావులపల్లి గోవింద్ సోమవారం మృతి చెందాడు. గత శనివారం ఆయన స్వగ్రామమైన గుడిపాడు గ్రామంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారి దాటుతుండగా కారు గోవిందును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన అతనిని నరసరావుపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్ఐ జీవి చౌదరి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని టిడిపి నాయకులు మలినేని గోవిందరావు, టిడిపి నాయకులు కుక్కపల్లి సారథి సందర్శించి నివాళులర్పించారు.

## దిగజారుతున్న మిర్చి ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ధర రూ.12 వేలు నుంచి రూ.13 వేలు పలుకుతోంది. దీంతో పెట్టుబడులు కూడా వచ్చేలా లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి సౌకర్యం బాగా ఉన్న పొలాల్లో ఎకరాకు 25 క్వింటాళ్ల పైనే దిగుబడి వచ్చే అవకాశం ఉంది. తెగుళ్ల కారణం పది క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

**పెట్టుబడి కూడా వచ్చేలా లేదు**

**- మాలపాటి సుబ్బయ్య, రైతు, రామచంద్రకోట**

మూడు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశా.. తెగుళ్ల నుంచి పంటను కాపాడుకునేందుకు మార్కెట్లో వచ్చిన కొత్త మందులను పిచికారీ చేశా.. పెట్టుబడి రూపంలో రూ.ఐదు లక్షల వరకూ ఖర్చు చేశా.. 30 క్వింటాళ్ల దిగుబడి కూడా రావడం గగనమే అనిపిస్తోంది. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

**మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- కొనగంటి నాగేశ్వరరావు, రైతు, రామచంద్రకోట**

ఆరుగాలం కష్టించి కంటికి రెప్పలా కాపాడుకున్న మిరప తోటలకు తెగుళ్ల సోకాయి. దిగుబడులు రాని పరిస్థితి నెలకొంది. పెట్టుబడులు పెరిగిపోయాయి. రెండున్నర ఎకరాల్లో మిరప తోటను సాగు చేశారు. నష్టలు తప్పేలా లేవు. నష్టపోయిన నాలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

## పోలీసుల అవగాహన ర్యాలీ

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రేపల్లె డీఎస్పీ తుపాకుల శ్రీనివాసరావు అన్నారు. హెల్మెట్ వాడటం వలన వ్యక్తుల ప్రాణాలతో పాటు వారిపై ఆధారపడిన కుటుంబాలకు మేలు చేసిన వారు అవుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించేందుకు చెరుకుపల్లి, గుల్లపల్లి ప్రధాన రహదారిలో 50 మంది పోలీస్ సిబ్బంది హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు.

# యుటిఎఫ్ నాయకుడు నరసింహారావు మృతి

**నివాళులర్పించిన నాయకులు, ఉపాధ్యాయులు**

**ప్రజాశక్తి - పంగులూరు**

నరసింహారావు(ఫైల్)

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పంగులూరు మండల శాఖ అధ్యక్షులు, రేణింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావు (51) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న నరసింహారావు గత సోమవారం విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం కన్నుమూశారు. నరసింహారావు స్వగ్రామం కోరిసపాడు మండలం, రావినూతల గ్రామం. అక్కడ చదువుకుంటూనే చిన్నతనం నుంచి వామపక్షవాది కేవల్ కాంతారావు దగ్గర ట్యూషన్ చదివేవాడు. అప్పటి నుంచి వామపక్ష భావాల వైపు ఆకర్షితుడై కమ్యూనిజం వైపు అడుగులు వేశాడు. కొంతకాలం పాటు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశాడు. ఉపాధ్యాయుడుగా ఉంటూనే అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. ఉపాధ్యాయ నాయకుడిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన నరసింహారావు రెండేళ్ల క్రితం రేణింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడిగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యాడు. ప్రస్తుతం యుటిఎఫ్ పంగులూరు మండల శాఖ అధ్యక్షుడిగా కూడా పనిచేస్తున్నాడు. నరసింహ రావుకు భార్య పద్మ, కుమారుడు గౌతమ్, కుమార్తె శరణ్య ఉన్నారు. కుమారుడు గౌతమ్ అమెరికాలో ఎంఎస్ చేసి ఉద్యోగం చేస్తున్నాడు. కుమార్తె శరణ్య దంత వైద్యురాలిగా భీమవరంలో చదువు పూర్తి చేసుకుంది. నరసింహారావు మృతదేహం సోమవారం మధ్యాహ్నం అద్దంకిలోని భాగ్యనగర్‌లో ఉన్న ఆయన ఇంటికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు బోరున విలపించారు. జిల్లాలోని అనేక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వచ్చి ప్రియమైన మిత్రునికి కన్నీటి వీడ్కోలు పలికారు. సాయంత్రం 6 గంటలకు ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

నివాళులర్పిస్తున్న నేతలు

**సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య సంతాపం**

**బాపట్ల:** పంగులూరు మండల యుటిఫ్ శాఖ అధ్యక్షుడు టి.వి. నరసింహారావు మృతి యుటిఎఫ్ ప్రజాసంఘాల ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. సోమవారం నరసింహారావు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, సుదీర్ఘకాలంగా యుటిఎఫ్‌లో పనిచేస్తూ ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఆయన లేని లోటు తీర్చలేనిది అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా నరసింహారావు మృతికి జిల్లా యుటిఎఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, బాపట్ల కర్లపాలెం, పిట్లలవానిపాలెం మండల యుటిఎఫ్ శాఖలు, పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

అత్తోట హార్దీని సన్మానిస్తున్న దృశ్యం

## అబాకస్ ఛాంపియన్‌కు సన్మానం

**ప్రజాశక్తి-కొల్లూరు**

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో సత్తా చాటిన బాపట్ల జిల్లా కొల్లూరు మండలానికి చెందిన అత్తోట హార్దీ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమవారం కొల్లూరులో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చినందుకు హార్దీకి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కనబరిచిన స్టూడెంట్స్‌కు ట్రస్ట్ తరపున ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అలపర్తి బాబు, కొమ్మూరి మధు, పులివర్తి సోమయ్య పాల్గొన్నారు

రైతును సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

## జాతీయ రైతు దినోత్సవం

**ప్రజాశక్తి-అద్దంకి**

మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రోటరీ క్లబ్ ఆఫీస్‌లో, స్వర్గీయ చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మనదేశం వ్యవసాయ దేశమని, చరణ్ సింగ్ రైతు పక్ష పాతి అని, రైతుల కొరకు ఎన్నో పోరాటాలు చేశారని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వాలు ఇంకా బాగా చేసి రైతుని ఆదుకోవాలని వీరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తున్న గోవాడ రైతు నరిశెట్టి రమేష్‌ని రోటరీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ఏ.జి.షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, అద్దంకి లేవిప్రసాద్, డాక్టర్ ఉబ్బా దేవపాలన, పసుపులేటి ఆంజనేయులు, కాకర్ల వెంకటేశ్వర్లు, ఊటుకూరు రామకోటేశ్వరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, చామర్తి గురుశేఖర్, అంజాద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

## ఆలయం సందర్శన

**ప్రజాశక్తి-అద్దంకి**

అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సోమవారం దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీంగ్(ఉమ్మడి ప్రకాశం నెల్లూరు, గుంటూరు జిల్లాలు) సిహెచ్.శ్రీనివాసరావు సందర్శించారు. ఆలయం యొక్క ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మార్కింగ్ తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వాసు, అద్దంకి ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు కరిముల్లా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలతో వ్యవసాయ సంక్షోభం

### మార్టూరులో నల్ల చట్టాల ప్రతులు దహనం

**ప్రజాశక్తి-మార్టూరు**

వ్యవసాయంలో పంటల మార్కెటింగ్‌కు సంబంధించిన పాలసీని రాష్ట్రాల పరిధి నుంచి కేంద్రం లాక్కోవడం ద్వారా వ్యవసాయం మరింత సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని మార్టూరు మండల రైతు సంఘ నాయకులు ఆరోపించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడారు. వ్యవసాయ సంక్షోభానికి ప్రకృతి వైపరీత్యాలు ఒక కారణం కాగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న మార్కెటింగ్ విధానం మరొక కారణమని వారు అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే వారిపై ఉక్కు పాదం మోపటం దారుణమని, అందుకు దేశ రాజధాని ఢిల్లీలో సంవత్సరం నుంచి రైతులుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దమనకాండే అందుకు నిదర్శనమని వారు విమర్శించారు. రైతుల భూహక్కులలో తప్పులకు సంబంధించిన సవరణలకు రెవెన్యూ సిబ్బంది రైతులను ప్రలోభ పెడుతున్నారని వారు ఆరోపించారు. పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించి రైతులతో సంప్రదించి వారి భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మార్టూరు తహశీల్దార్ టి.ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం స్టేట్ బ్యాంక్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు వి.కృష్ణమూర్తి, వై.రాంబాబు, బత్తుల హనుమంతరావు సాంబశివరావు, కందిమల్ల రామ కోటేశ్వరరావు, బి.సూరిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాల ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాశక్తి-వేటపాలెం**

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల పాలిటెక్నిక్ విద్యార్థులు వాలిబాల్, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ ఆటలలో జిల్లా స్థాయి పోటీలలో విన్నర్స్‌గా గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని డీఏ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2024 సందర్భముగా జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి గేమ్స్ స్పోర్ట్స్ పోటీలలో కబడ్డీ పోటీలలో విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు కె.జగదీశ్ బాబు తెలిపారు. కబడ్డీ జట్టులో యన్. గౌతమ్, పి.శ్రావణ్ కుమార్, యన్.శ్రీకర్ ప్రసాద్, జి.సూర్య, ఆర్.రిచర్డ్ రాసారియో, బి.రాకేష్, పి.హెజికయ్య, యన్.రుత్విక్, యం.గేణేష్ యస్.జాన్ రాజ్, జె.రాఘవేంద్ర, జె.స్వరూప్ రాజ్, యన్. మధు సాయి, పి.ఖాజా మహిద్దీన్ జట్టు ఈ పోటీలలో పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. వాలిబాల్ జట్టులో యు.మహేష్. సిహెచ్.సంజయన్ వర్మ, బి.శివాజి, జె.రాఘవేంద్ర, జె.స్వరూప్ రాజు, యన్.వెంకటేష్, జి.ఖాజా మొహిద్దీన్, యం.గణేష్, ఆర్.రిచర్డ్ రొసారియో, పి.హెజికయ్య, ఆర్.ఎజ్రా సామియేలు, వి.తరుణ్ బాబులు జట్టులో ప్రతిభ చూపారు. 9 జట్లుతో పోటీపడి సింగిల్స్‌లో యం.సురేష్ కిరణ్, డబల్స్ యం.సురేష్ కిరణ్. కె.రిషిల జట్టు ఫైనల్స్‌లో గెలిచి విన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. రన్నింగ్ రేస్‌లో 300 మీటర్ల పోటీలలో యన్.శ్రీకర్ ప్రసాద్ విన్నర్‌గా నిలిచినట్లు కళాశాల క్రళాశాల ప్రధాన అధ్యాపకులు కె.జగదీశ్ష్ బాబు తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలలో విన్నర్స్‌గా నిలచిన రన్నింగ్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ జట్లు 2025 జనవరిలో విశాఖ పట్టణంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని కళాశాల డిప్యూటీ డైరక్టర్ కె.విజయభాస్కర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

## ఉపాధి పనులపై నేడు సమావేశం

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై నేడు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఉపాధి హామీ పథకం పను లపై మండల పరిధిలోని మొత్తం 16 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాలను, గుర్తించిన విషయాలను చర్చించేందుకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజావేదిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా చెంచయ్య

**ప్రజాశక్తి-బాపట్ల**

వైసీపీ బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ చెంచయ్య నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న చెంచయ్యకు యువజన విభాగం అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెంచయ్యను నియమించారు. సోమవారం బాపట్లలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున చెంచయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 'ఆంధ్రకేసరి' పురుషుల ఖోఖో జట్టు ఎంపిక

**ప్రజాశక్తి - పంగులూరు**

తమిళనాడులోని తిరువూరులో ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్‌కు వెళ్లే ఆంధ్రకేసరి యూనివర్సిటీ ప్రకాశం జిల్లా ఒంగోలు పురుషుల జట్టుకు సోమవారం దగ్గుబాటి చెంచురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ గ్రౌండ్లో క్రీడాకారులు ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో ప్రకాశం జిల్లా డిగ్రీ కళాశాలలో మరియు బిపిఈడి కళాశాల నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 15 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దేవి వరప్రసాద్ అబ్జర్వర్‌గా, డాక్టర్ సాయి సురేష్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా పాల్గొని జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమంలో దగ్గుబాటి చెంచురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చిలుకూరి శ్రీధర్ రావు, ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీ డైరెక్టర్, రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆవిర్భావం తరువాత మొట్టమొదటిసారిగా ఖోఖో జట్టును పంపుతున్నామని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు తెలిపారు. వీరికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జట్టు ఈనెల 26వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని తిరుపుతూరు యూనివర్సిటీకి బయలుదేరి వెళ్తుందని తెలిపారు.

**ఆంధ్రకేసరి యూనివర్సిటీ పురుషుల జట్టు**

పొదిలి వివేకానంద బిపిఈడి కాలేజీకి చెందిన జిఎన్‌వి శ్రీను, ఎస్‌కే. అహ్మద్, ఏ.వీరాంజనేయులు, కె.రామ్మోహన్, యు.గణేష్, సింగరాయకొండలోని సిద్ధమూర్తి బిపిఈడి కాలేజీకి చెం దిన బి.లక్ష్మీనారాయణ, ఇంకొల్లులోని దగ్గుబాటి చెంచురామయ్య మెమోరియల్ డిగ్రీ కాలేజీకి చెందిన పి.గోపి, ఎం.ప్రసాద్, వై.సుధీర్, కే.వెంక టరావు, ఎన్.శాలెం రాజు, జె.వినయ్, ఐ.ఏలియా, వి.సిద్దు ప్రసాద్, ఎం.మంత్రునాయక్ ఎంపికయ్యారు.

క్రీడాకారులను పరిచయం చేసుకున్న సెలక్షన్ కమిటీ

## ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

**ప్రజాశక్తి-బాపట్ల**

కేంద్రపాలిత ప్రాంతం చండీఘర్‌లో విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం బాపట్లలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది అన్నారు. చండీఘర్, ఉత్తర్ ప్రదేశ్, తెలంగాణలో డిస్కంలను ప్రైవేటుపరం చేసి అదానికి కట్ట పెట్టాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు బిగించి వినియోగదారులపై భారం మోపుతున్నారని, విద్యుత్‌ను ప్రైవేటు మార్గంలో పయనింప చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించిందని ఆయన అన్నారు. విద్యుత్తు రాబోయే కాలంలో అందని సరుకుగా మారిపోతుందని, దీనిద్వారా దేశంలో ఆదానీలాంటి పెద్ద బడా పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ చండీఘర్‌లో విద్యుత్ కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణమైన సహకారాలు అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్తు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జె. శామ్యూల్, నాయకులు శరత్, యు శామ్యూల్, వీరాస్వామి, ప్రభాకర్, మారుతి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నేతలు

# ఉర్దూ విద్యకు గ్రహణం

- జిల్లాలో 37 పోస్టులు ఖాళీ
- ముందుకు సాగని విద్యా బోధన
- పట్టించుకోని విద్యాశాఖ

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

ఉర్దూ విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఆ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదు. దీంతో ఉర్దూ మాధ్యమం బోధించే ఉపాధ్యాయులు కరువయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉర్దూ విద్యను రెండో అధికార భాషగా గుర్తించింది. అయినప్పటికీ ప్రోత్సాహకం కరువైంది. విద్యార్థులు ఇతర మాధ్యమాల్లో విద్యనభ్యసించలేక చదువులో వెనుకబడి డ్రాపౌట్స్‌గా మిగిలిపోతున్నారు. ఉర్దూ మీడియంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో జిల్లాలో ఉర్దూ మీడియం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉర్దూ మీడియంలో తమ పిల్లలను చదివిస్తే కచ్చితంగా ఉర్దూ టీచర్ ఉద్యోగం వస్తుందని మైనారిటీలు తమ పిల్లలను అధిక సంఖ్యలో ఉర్దూ మీడియంలో చేర్చేవారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ఉర్దూ మీడియాన్ని పట్టించుకోకపోవడం, జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ఉర్దూ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**జిల్లాలో ఉర్దూ పాఠశాలల తీరు ఇదీ.**

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాల ఉంది. ఇక్కడ 8వ తరగతి వరకు మాత్రమే తరగతులు నిర్వహిస్తున్నారు. 8వ తరగతి వరకు ఉర్దూ చదివిన విద్యార్థులకు 9వ తరగతి చదవడానికి అందుబాటులో ఉర్దూ పాఠశాలలు లేకపోవడంతో మధ్యలోనే చదువులు నిలిపివేస్తున్నారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో 203 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. యర్రగొండపాలెంలో ముస్లిం మైనార్టీల కుటుంబాలు 1100 వరకూ ఉన్నాయి. ముస్లింల పిల్లలు చదువుకునేందుకు ఉన్నత పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఉర్దూ మీడియంలో లేకపోవడంతో గత్యంతరం లేక చాలా మంది ముస్లింలు మొదటి నుంచి ఇంగ్లీష్, తెలుగు మీడియంలో తమ పిల్లను చదివించుకుంటున్నారు. ఉర్దూ చదువుకునే అవకాశం ఉంటే ఎక్కువ మంది ఉర్దూ విద్యనభ్యసించేందుకు సిద్ధంగా ఉన్నారు. కంభంలో ఉర్దూ మీడియంకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 60 ఏళ్లుగా ఉర్దూ మీడియం ఉంది.34 ఏళ్లుగా జూనియర్ కళాశాలలో ఉర్దూ

ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల

మీడియం కొనసాగుతోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియంలో ఖాళీగా ఉన్న లెక్కలు, ఉర్దూ, సోషల్ టీచర్ల పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో హైస్కూళ్లు, జూనియర్ కళాశాలలు లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రాథమిక విద్య తర్వాత ఎక్కడికి పంపించాలో అర్థంకాక ఉర్దూ మీడియంలో చదివించేందుకు సంకోచిస్తున్నారు. మరికొందరు తల్లిదండ్రులు మొదట ఉర్దూ మీడియం చదివించినా 8వ తరగతి నుంచి ఇంగ్లిష్ మీడియంలో చేర్పిస్తున్నారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియంలో హెచ్‌సిఎంఎల్ గ్రూపు అందుబాటులో ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అక్కడ ఇంటర్ వరకు చదువుకుంటున్నారు. గతంలో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది ఉర్దూ మీడియం విద్యార్థులుండగా ప్రస్తుతం ఆ సంఖ్య 60కు చేరింది.

**ఇంటర్ తర్వాత ఇతర జిల్లాలే దిక్కు..**

ఇంటర్ వరకూ కంభంలో ఉర్దూ మీడియంలో చదువుకున్నా ఆ తర్వాత డిగ్రీ, డీఎడ్ చదువుకోవాలంటే మన జిల్లాలో ఎక్కడా అవకాశం లేదు. ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో గుంటూరు జిల్లా బోయపాలెం, పశ్చిమగోదావరి జిల్లా దూబేచెర్లలో మాత్రమే ఉర్దూ డిఎడ్ కళాశాలలున్నాయి. డిగ్రీ చదవాలనుకునే విద్యార్థులు సైతం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెకొంది.

**ఉర్దూ ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు**

జిల్లాలో ఉర్దూ మీడియంలో ప్రైమరీ పాఠశాలలు 31, అప్పర్ ప్రైమరీ 8, హైస్కూల్ 1 ఉన్నాయి. ఉర్దూను ఓ భాషగా బోధించే ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ప్రెమరీ 37, అప్పర్ ప్రెమరీ 6, హైస్కూల్స్ 17 ఉన్నాయి. జిల్లాలో 155 ఉర్దూ పోస్టులు ఉండగా 118 మంది ఉన్నారు. 37 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని చోట్ల ఉర్దూ బోధించే ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూత పడుతుండగా కొన్ని చోట్ల రేషనైలైజేషన్ ద్వారా ఇంగ్లీషు ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. దీంతో ఇంగ్లీషు మీడియం ఉపాధ్యాయులు ఉర్దూ బోధించ లేక పోతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య తగ్గి అసలు ఉర్దూ పోస్టులే అవసరం లేదని జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపిస్తున్నారు. దీంతో డీఎస్సీలో సైతం ఉర్దూ పోస్టులకు లేకుండా పోయే ప్రమాదముంది.

### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

**సయ్యద్ షాబీర్‌బాషా, జడ్పి కో ఆప్షన్ మెంబర్**

జిల్లాలో ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఉర్దూ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలి. లేకుంటే కొంత కాలానికి రాష్ట్ర ప్రభుత్వం రెండో భాషాగా గుర్తించిన ఉర్దూ విద్య కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.

### జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఉమెర, 8వ తరగతి**

యర్రగొండపాలెంలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి. ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి. దీంతో వంద లాది మంది ముస్లిం విద్యార్థులు మధ్యలో చదువుకు ఆపి వేయకుండా ఉర్దూ విద్యను చదువుకునే అవకాశం కలుగుతుంది.

### అవకాశాలు లేక ఇబ్బందులు

**ఇర్ఫాన్, 8వ తరగతి,**

ఉర్దూ మాధ్యమంలో చదువుకోవడానికి ఆసక్తి ఉంది. ఎనిమిదో తరగతి తర్వాత చదువుకునేందుకు ఉర్దూ యుపి పాఠశాలలో అవకాశం లేదని విద్యార్థులు చేరడం లేదు. ఎనిమిదో తరగతి తర్వాత ఉర్దూలో తొమ్మిదో చదవడానికి కంభంలో మాత్రమే అవకాశం ఉంది. బాలికలు అంతదూరం వెళ్లి చదవడానికి ఆసక్తి చూపడం లేదు. పాఠశాల స్థాయిని పెంచి పదో తరగతి వరకూ చదువుకోవడానికి ఉపాధ్యాయులను నియమించాలి.

పురస్కారాలు అందజేస్తున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**ప్రజాశక్తి-కొత్తపట్నం**

కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు ఒంగోలులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, గర్భిణి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి ఆధ్వర్యంలో సోమవారం బహుమతులు అందజేశారు. గత విద్యాసంవత్సరంలో మూడవ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ ప్రతి క్లాస్‌లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా అవార్డులు అందజేశారు. అదేవిధంగా అధిక హాజరు శాతం సాధించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులను వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు సిహెచ్. కోటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. తొలుత విద్యార్థులకు చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేసి అవగాహన కల్పించేందుకు మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, ఖాసిం సైదా, శ్యామ్ కుమార్, గోపి, చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

## క్రీస్తు చూపిన బాటలో నడవాలి

### జిల్లాకలెక్టర్ వెంకట మురళి

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

యేసుక్రీస్తు చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల 'హై టీ' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రైస్తవులకు క్రిస్మస్ పండగ గొప్పదని తెలిపారు. ఈ పండుగను అందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ప్రపంచ మానవాళికి ప్రేమ, దయ, అహింసా మార్గాన్ని యేసుక్రీస్తు చూపారన్నారు. మనకు చాలా మతాలు ఉన్నాయని, అన్ని మతాలు కూడా ఒకే పోలికను కలిగి ఉన్నదని, మనుషులందరూ మానవత్వాన్ని కోరుకుంటారని అన్నారు. ఇతర వ్యక్తుల పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలని అన్నారు.అహింస మార్గాన్ని ఆచరించటం, ఇతరుల పట్ల హాని తలపెట్టకుండా ఉండటం, ధర్మాన్ని నువ్వు కాపాడితే అది నిన్ను కాపాడుతుందని తెలిపారు. . మనుషులు అని పిలవడానికి కారణం మానవత్వం కలిగి ఉండటమని తలెఇపారు.. శాంతి, పరోపకారం వంటి గుణాలతో మెలగాలని యేసు చూపిన మార్గం నేటి సమాజానికి దిక్సూచిలా మారిందని కలెక్టర్ చెప్పారు . యేసు క్రీస్తు ఒక ప్రశాంతమైన సమాజాన్ని ఆకాంక్షిస్తూ ఒక ధార్మిక మార్గాన్ని ప్రజలకు సూచించారన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారిగా పి.గ్లోరియా మాట్లాడుతూ, ఆనంద, జైజై ద్వానాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపు కోవాలన్నారు. అందరూ దానధర్మాలు చేస్తూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మరియు క్రైస్తవ మైనార్టీ ఆర్థిక సంస్థ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్, జిల్లా అధికారులు, లూథరన్ పాస్టర్ రెవరెండ్ డా.వరబాబు, సాల్వేషన్ ఆర్మీ మేజర్ ఏసుదాసు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణాన్ని కొనసాగించాలి

- వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ డిమాండ్
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురంలో గత ప్రభుత్వం హయాంలో నిర్మాణం కొనసాగిన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రైవేట్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలు విరమించుకోవాలని మార్కాపురం వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మార్కాపురం వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ మార్కాపురం రెవెన్యూ డివిజన్ ప్రాంతమైన గిద్దలూరు, యర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాలలో అత్యధికంగా చెంచు గిరిజనులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యానికి నోచక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి పూర్తికావస్తున్న కొత్త మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రజల ఆశలపై నీళ్ల చల్లడం మంచిది కాదన్నారు. ప్రజల కనీస

కలెక్టర్‌కు అర్జీ అందజేస్తున్న వైద్యకళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు

అవసరమైన వైద్య విద్య, ఆరోగ్యంకు సంబంధించిన మార్కాపురం మెడికల్ కళాశాల నిర్మాణానికి కొద్ది పాటు నిధులు ఇస్తే పూర్తవుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాల కొనసాగాల్సి ఉండగా పనులు పూర్తిగా ఆపేసి, నియమించిన ప్రొఫెసర్లు, అధ్యాపక డాక్టర్లను, సిబ్బందిని వెనక్కి పంపడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న జిల్లా ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో ఒపిల సంఖ్య 150 నుంచి700కు పెరిగిందని ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య కళాశాల ఆవశ్యకతను గుర్తెరిగి పున:ప్రారంభించాలన్నారు. ప్రభుత్వమే ఆధ్వర్యంలోనే వైద్య కళాశాల నిర్మాణం నిర్వహించాలని, నియమించిన డాక్టర్లను కొనసాగిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అందె నాసరయ్య, కో-కన్వీనర్ డికెఎం.రఫీ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జివి. కొండారెడ్డి, ఎంపిజె రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

# భూప్రకంపనలపై ప్రజలు ఆందోళన చెందవద్దు

## టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

వినతి పత్రం అందజేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**ప్రజాశక్తి-దర్శి**

గత కొద్ది రోజులుగా నియోజక వర్గంలో ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో స్వల్ప భూ ప్రకంపనలు చూస్తున్నాం. అయితే దీనిపై దర్శి తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం దర్శిలోని నివాసంలో అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముండ్లమూరు ఇన్‌చార్జి తహశీల్దార్ శ్రీకాంత్ తక్షణమే ఈ భూ ప్రకంపనలపై నివేదిక ఇవ్వాల ని ఆమె కోరారు. ఆమెతో పాటు డిఎస్పి లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు, తాళ్లూరు ఎస్ఐ మల్లిఖార్జున తదితర అధికార బృందంతో ప్రకంపనలపై చర్చించారు. అధికారులతో కలిసి నేషనల్ జియోగ్రాఫిక్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ అధికారులతో ఫోను ద్వారా సంప్రదింపులు జరిపారు. జరుగుతున్న ప్రకంపనల తీవ్రతను అధికారులకు తెలియజేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కూడా తీవ్రతపై మాట్లాడారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. దీనిపై నేషనల్ జియోగ్రాఫీ రీసెర్చ్ సెంటర్ అధికారులు స్పందిస్తూ రెండు రోజుల్లో నివేదిక అందజేస్తామని అన్నారు. ఎందుకు ఇలా ప్రకంపనలు జరుగుతున్నా యన్న విషయంపై లోతైన సమీక్ష జరుగుతుందని అన్నారు. ఈపాటికే తమ దృష్టికి వచ్చిందని, దీనిపై తీవ్రంగా పరిగణించి రీసర్చ్ చేస్తున్నామని అన్నారు. అయితే ఇలాంటి చిన్నచిన్న ప్రకంపనలకు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాతా వరణంలో మార్పులు వల్ల ఇలాంటివి వస్తుంటాయని తెలిపారు. దీనిపై డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలో భూ ప్రకంపనలపై ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. తుఫాను వాతావరణంలో మార్పులతో సముద్రంలో అలల ప్రభావం వల్ల ఇలాంటి ప్రకంపనలు సహజమని జియోగ్రఫీ అధికారులు చర్చించామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ప్రజలు ఎవరు భయపడాల్సిన పని లేదని వివరించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

## వివాహ వేడుకల్లో బూచేపల్లి

**ప్రజాశక్తి-తాళ్లూరు**

దర్శి, కురిచేడు రోడ్‌లోని పిటిఎస్ కళ్యాణ మండపంలో కల్లూరి హరిబాబు వివాహానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ, వరులను ఆశీర్వదించారు. ఆమె వెంట వైసిపి నాయకులు కెవి రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఒ బి ప్రసాద్‌రావు

## వ్యవసాయ పథకాలపై అవగాహన

**ప్రజాశక్తి-తాళ్లూరు**

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయవాఖ అధికారి బి ప్రసాదరావు సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల భీమా, రైతు సేవా కేంద్రాల సేవలు, వడ్డీ లేని రుణాలు, అన్నదాత సుఖీభవ, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ మార్కెటింగ్, పట్టుపరిశ్రమ, ఉద్యానవనశాఖ, వ్యవసాయ యాంత్రీకరణ, డిజిటల్ వ్యవసాయం, ఎరువుల సరఫరా, పొలం పిలుస్తోంది, భూసార పరీక్షలు, విత్తనాల రాయితీ, ఉచిత వ్యవసాయం విద్యుత్, ఎన్‌టిఆర్ జలసిరి, వ్యవసాయంకు ఉపాధి హామీ అనుసంధానం, సహాకారవాఖ ద్వారా రుణాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నేతలు

## అమిత్‌షా వ్యాఖ్యపట్ల దళిత సంఘాల నిరసన

**ప్రజాశక్తి-దర్శి**

కేంద్ర హెూం మంత్రి అమీషా భారత పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని రాష్ట్ర దళితసేన అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, నవ్యాంధ్ర, మాదిగ చర్మకారుల డప్పు కళాకారుల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట గోవిందప్రసాద్ మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బాధ్యత రహితమైందని, ఆయన మంత్రి పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర దళితసేన ప్రజా సంఘాల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటువంటి ఘటన మళ్లీ పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి ముండ్లమూరు ఏరియా కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్, కొర్నెపాటి కోటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి

సివి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-దర్శి**

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా స్థానిక కెజిబివి ఉన్నత పాఠశాలలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షణలో దర్శి పరిసర ప్రాంతంలో గణిత శాస్త్ర భోదకులను పలువురిని ఆహ్వానించి, విద్యార్ధులతో వారి అనుభవాలు పంచుకున్నారు. విద్యార్ధులను ఆలోచింప జేసేవిధంగా పలువరు సందేశం ఇచ్చారు. వారందరినీ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు యేరేసీ వెంకట ప్రసాదరెడ్డి, నాదెండ్ల శ్రీనివాసరావు, ముక్కు రమణారెడ్డి, చెన్నూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎస్ఎన్‌సిహెచ్ సుబ్బారావు, జె సుశీలమ్మ, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఎబిసి ఉన్నత పాఠశాలలో సెమిక్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-తాళ్లూరు**

స్థానిక ఎబిసి ఉన్నత పాఠశాలలో సెమీక్రిస్టమస్ వేడుకలు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సెమిక్రిస్టమస్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, దయతో ఏసుప్రభువు ప్రపంచాన్ని జయించారని ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శమని చెప్పారు. పండుగ విశిష్టతను తెలిపేందుకు సెమిక్రిస్టమస్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. దైవవాక్యబోధకులు బిషఫ్ మాట్లాడుతూ పాఠశాలలో సెమీ క్రిస్టమస్ కార్యక్రమాల నిర్వహణ వలన నేటి తరానికి పండుగ విలువను తెలియజేసే ప్రయత్నం గొప్పదని చెప్పారు. కరస్పాండెంట్ టి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి చేడుల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని చెప్పారు. డైరెక్టర్ కాలేషాబాబు మాట్లాడుతూ తల్లి దండ్రులు కష్టాన్ని విద్యార్థులు గుర్తించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపరాణి, చిన్నయ్య, సుష్మిత, చిరంజీవి, బ్యాంకు ఉద్యోగి ప్రగతి, ఫాస్టర్ మోహన్‌రావు, దైవ వాక్యాన్ని చదివి వినిపించారు. అనంతరం కేక్ కట్ చేశారు. విద్యార్థులకు కేక్‌లు, మిఠాయిలను పంపిణీ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**సిఎస్ పురం :** స్థానిక ఉపాధి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ వాక్యావతి, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** మండలంలోని అంబాపురం గ్రామంలో సెమీక్రిస్మస్ వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఆర్ హేమలత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాగుమడుగు మాజీ ఎంపీటీసీ ఎంసిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ యేసు క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. సెమీ క్రిస్మస్‌ను పాఠశాలలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పి సునీత, వైస్‌చైర్మన్ మరిదాస్, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న అధికారులు

కేక్ కట్ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు హేమలత

పెదారికట్ల సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ సురేష్

## రెవెన్యూ సదస్సులో 22 అర్జీలు

**ప్రజాశక్తి - కొనకనమిట్ల**

మండలంలోని పెదారికట్లలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 22 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ ఆవుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గ్రామ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. సదస్సుకు అధికారులు మీ గ్రామాలకు వచ్చినప్పుడు మీ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే భూ వివాదాలను ఆయా గ్రామాలలోనే పరిష్కరించేందుకు సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో ఇచ్చిన ధరకాస్తులను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలలో పర్యటించి సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ తాతిరెడ్డి, నాయకులు భారతి కృష్ణారెడ్డి, మూలే చెన్నా రెడ్డి, రాజాల నిమ్మారెడ్డి, ఆర్ఐ మహదేవరెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, విఆర్ఓలు ఎంఎస్‌వి దిలీప్ కుమార్, రమేష్, కె జానయ్య, వెంకటసుబ్బారెడ్డి, సచివాలయ సర్వేయర్లు ఎర్రబెల్లి రవితేజ, రాజశేఖర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ ఎం శ్రీనివాసరెడ్డి

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి - పొదిలి**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేదలైన ఆర్ఫాన్, సెమి ఆర్ఫాన్ విద్యార్థులకు సోమవారం బట్టలు పంపిణీ చేశారు. విద్యాశాఖ అధికారి, పొదిలి ఉపాధ్యాయుల సహకారంతో అనాధలైన పిల్లలకు బట్టలు అందించడం ఆనందంగా ఉందని ఎంఈఓ ఎం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్‌రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లి రమణారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు యోగిరెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, మానవతా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సామంతపూడి నాగేశ్వరరావు, బండి అశోక్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

# అధికారుల డుమ్మా



అధికారులు లేక ఖాళీగా ఉన్న కుర్చీ

ఒక్క అధికారీ హాజరు కాని పట్టణ ప్రణాళికా విభాగం

**ప్రజాశక్తి-గిద్దలూరు**

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం మున్సిపల్ అధికారులు డుమ్మా కొట్టారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కూడా కార్యాలయంలోని పలువురు సిబ్బంది హాజరు కాలేదు. సిబ్బంది లేకపోవడంతో ఫిర్యాదులు చేయడానికి వచ్చిన పలువురు ప్రజలు అసహనానికి గురై వెనుదిరిగారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్‌ను వివరణ కోరగా ఎవరూ సెలవు మంజూరు కోరలేదని తెలిపారు. గుంటూరులో జరిగే మున్సిపల్ శాఖ సమావేశానికి తాను, ఏఈ రవీంద్రుడు హాజరయ్యామని అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మొత్తం మేనేజర్ రంగారావు చూస్తున్నాడని, ఆయన తనతో టచ్‌లో ఉన్నారని, ఎవరైనా సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరు అయినట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. అయితే మేనేజర్ రంగారావును వివరణ అడగగా తాను సెలవులో ఉన్నానని, కానీ మిగతా సిబ్బంది మొత్తం హాజరయ్యారని, తాను సెలవు కావడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ టపా ఖాదర్‌వలి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షేక్ టపా ఖాదర్‌వలిని సోమవారం ఎంతమంది విధులకు హాజరయ్యారో తెలపాలని కోరగా ఆయన నిరాకరించారు. విధులకు సక్రమంగా రాకుండా నెల నెలా ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో అనసూయ

## బాల్య వివాహాలను నివారించాలి

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

బాలికలకు కిషోరి వికాసం కార్యక్రమం ద్వారా బాల్య వివాహాలు, పాఠశాలలలో డ్రాప్ అవుట్, చైల్డ్ ఎబిలిటీస్, బాల కార్మికులగా చేరకుండా తగు చర్యలు చేపట్టాలని పల్లపట్ల సిడిపిఓ ఎం.అనసూయ పేర్కొన్నారు. కిషోరి వికాసం కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, సెక్రటరీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ కమిటీ సభ్యులకు పలు విధాలైన సూచనలు చేశారు. పాఠశాలలకు దూరంగా ఉన్న కిషోరి బాలికలను గ్రూపుగా చేసే బాధ్యత మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ కార్యదర్శులు తీసుకోవాలని తెలిపారు. ఈ గ్రూపులో బాలికల విద్య, పోషకాహారము, రుతుక్రమం పరిశుభ్రత, బాల్య వివాహాలు, వృత్తిరీత్యా ఆత్మరక్షణ, ఫోక్సో చట్టము, జీవనోపాధి అవకాశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈ గ్రూపు ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

## శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26న నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వాడవాడల పార్టీ పతాకాలను అవిష్కరించి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1925 డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిందని 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగిడుతుందని ఆయన చెప్పారు. ఆ నాటి నుంచి భారత గడ్డపై సిపిఐ ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కమ్యూనిస్టు లు లేకుండా పోరాటాలు లేవన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బండారు శ్రీనివాసరావు, గొట్టుముక్కల బాలాజీ, చేతివృత్తిదారుల సమాఖ్య సభ్యులు వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

27న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన

వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ

పోరుబాట వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

**ప్రజాశక్తి-బాపట్ల**

ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిన చంద్రబాబు నేడు విద్యుత్ బిల్లుల రూపంలో ప్రజల రక్తం పీల్చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గాల సమన్వయకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. విద్యుత్ బిల్లుల పెంపుదలకు నిరసనగా 27న నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు, ధర్నా కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. దీనికి సంబంధించిన పోరుబాట గోడ ప్రతులను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారు అన్నారు. సంపద సృష్టిస్తానని హామీలు గుప్పించిన చంద్రబాబు పన్నుల రూపంలో ప్రజల నెత్తిన విద్యుత్ విద్యుత్ భారాన్ని మోపి ప్రజలను ఆర్థికంగా కుంగదీస్తున్నారన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ నిరుపేద వర్గాలకు చెందిన ప్రజలపై వేలకి వేల రూపాయలు విద్యుత్ బిల్లుల రూపంలో భారం మోపుతున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు వైసిపి పోరాటం చేస్తుందన్నారు. ప్రతి వైసిపి నాయకులు విద్యుత్ అదనపు భారాన్ని వెంటనే తగ్గించాలని కోరుతూ పేదల పక్షాల వినతిపత్రాలను అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్, పర్చూరు సమన్వయకర్త యడం బాలాజీ, వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, బాపట్ల ఎంపీపీ హరిబాబు, బాపట్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కోకిరాఘవరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ గవినికృష్ణమూర్తి, పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్ వడ్డిముక్కల డేవిడ్, జిల్లా యువజనవిభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులు యల్లావుల సోహిత్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు జోగిరాజా, జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య, మహిళా విభాగం నాయకురాలు గొర్రుముచ్చు పుష్పరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తామని ప్రమాణం చేయిస్తున్న సిఐ హజరత్తయ్య

## విధిగా హెల్మెట్ ధరించాలి

**ప్రజాశక్తి-టంగుటూరు**

హెల్మెట్ ధరించక అనేక మంది మృతి చెందారని వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని శింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య కోరారు. హెల్మెట్ ధరించండి అంటూ వావిలేటిపాడు అడ్డరోడ్డు నుంచి వావిలేటిపాడు గ్రామం వరకు ఆయన ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ యెక్క ప్రాముఖ్యతను ఎస్పి దామోదర్ ఆదేశాల మేరకు ప్రజలకు వివరిస్తామన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ రకరకాల సాకులు చెప్పడం సరికాదని, కుటుంబ సభ్యుల క్షేమం కోసం హెల్మెట్ ధరించాలని సిఐ సూచించారు. ఈ మేరకు ద్విచక్ర వాహనాదారులతో ఆయన ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతో మేలు

**ప్రజాశక్తి-టంగుటూరు**

సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని సెర్ప్ కమ్యూనిటీ ఆర్గనైజరు మీరామొహిద్దీన్, సెర్ప్ సిబ్బంది నాంచార్లు తెలిపారు. సెర్ప్ ఐటిసీ–ఎమ్ఎస్‌కె ఆధ్వర్యంలో జరుగుమల్లి మండలంలోని దావగూడూరు గ్రామంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ కమ్యూనిటీ ఆర్గనైజర్ మీరామొహిద్దీన్ మాట్లాడుతూ పురుగుమందులు, కృత్రిమ ఎరువులు వాడటం వల్ల భూమిలో ఆర్గానిక్ కార్బన్ శాతం చాలా వరకు తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది నాంచార్లు, మీరా మొహిద్దీన్, ఇంజనీర్ కొండలరావు, దావగూడూరు ఏబీసీ సంఘం దామచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన నిర్వాహకులు

## విద్యార్థులకు నగదు బహుమతులు

**ప్రజాశక్తి-వేటపాలెం**

పందిళ్లపల్లిలోని ఉన్నత పాఠశాలలో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.40 వేలు నగదు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు ట్రోఫీలు అందజేశారు. రాష్ట్రస్థాయిలో సాంఘిక శాస్త్రంలో బెస్ట్ టీచర్‌గా ఎన్నికైన ఉమ్మిటి వేణుగోపాలరావుని ట్రస్టు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దశరథ రామిరెడ్డి ట్రస్టు తరఫున ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యాంకర్‌గా రామచంద్ర రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, రొండా వేణుగోపాల్ రెడ్డి, రొండా రామకృష్ణారెడ్డి, రొండా చిన్నమ్మాయి, మెడబలిమి శేఖర రావు, సత్రం మల్లేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి-కొల్లూరు**

కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన అన్నప రెడ్డి అభిషేక్, దావిరిశెట్టి కోటేశ్వరరావులు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు సోమవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు.

## క్లస్టర్ల వివరాలు తెలియజేయాలి

**ప్రజాశక్తి-బాపట్ల**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయుచున్న పాఠశాలల క్లస్టర్ల సముదాయాల వివరాలను ప్రజలకు తెలియజేయాలంటూ ప్రభుత్వ ఉత్తర్వుల జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేయుచున్న పాఠశాల క్లస్టర్ల వివరాల జాబితాలను ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం, మండల విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో సమాచారం కోసం ప్రదర్శించడం జరిగిందన్నారు. వీటిపై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలను ఈనెల23 నుండి 27 తేదీలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములో గాని ఎంఈవో కార్యాలయాల్లో గాని విద్యాశాఖ వెబ్ సైట్‌లో కానీ తెలియజేయాలన్నారు.

## కొండమంజులూరులో అన్నదానం

**ప్రజాశక్తి - పంగులూరు**

పంగులూరు మండలంలోని కొండమంజులూరు గ్రామంలో అన్నదానం నిర్వహించారు. వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.2.40 కోట్ల వ్యయంతో గుడి పునర్నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి రవికుమార్ కుమారుడు హర్షవర్ధన్, వైసీపీ సీనియర్ నాయకులు వైవి సుబ్బారెడ్డి, ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి, నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు, మాజీ సర్పంచి చింతల సహదేవుడు, బత్తుల వెంకటరావు, జాగర్లమూడి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పెంచాలి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని సామాజిక వేత్త గోళ్ళ రాజ సుందర్ బాబు అన్నారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్‌కు పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏడు రకాల సమస్యలతో పాటు రిజర్వేషన్లపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన విధానంలో భారతదేశంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడం లేదన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

## 100 శాతం బయోమెట్రిక్ హాజరు వేయాలి

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

సచివాలయ సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఎంపిడిఒలను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి స్కూల్ టాయిలెట్స్ ఇన్‌స్పెక్షన్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, హౌస్ ఇమేజ్ - జియో కోఆర్డినేట్స్, ఎన్‌పిసిఐ లింక్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, గహ నిర్మాణాల పురోగతి, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, ఎంఎస్ఎంఇ కు సంబంధించిన సర్వే తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎపిఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుపై ప్రతి రోజు మానిటరింగ్ చేయాలన్నారు. విధులు పట్ల ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తూ దీర్ఘకాలిక సెలవులు పెట్టిన వారిపై ప్రత్యేక దష్టి సారించాలని ఎంపిడిఒలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తో జీతాలకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని జడ్‌పి సిఇఒను ఆదేశించారు. నెలాఖరు నాటికి జియోట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, అందరి బ్యాంకు ఖాతాలను ఎన్‌పిసిఐతో మ్యాపింగ్ చేయాలన్నారు. హౌస్ హోల్డ్ క్లష్టర్లను ఆయా హాబిటేషన్లు, గ్రామ పంచాయతీలు, రెవెన్యూ గ్రామాలతో మ్యాపింగ్ చేయాలన్నారు. హౌస్ హోల్డ్ డేటాబేస్‌లో లేని వారి వివరాలను పొందు పరచాలని ఎంపిడిఒలను ఆదేశించారు. సచివాలయం వారీగా 0-6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల ఆధార్ అప్‌డేషన్ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ హేనసుజన, మెప్మా పీడీ టి. రవి కుమార్, క్షేత్ర స్థాయి నుంచి మున్సిపల్ కమిషనర్లు, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, ఇఒ పిఆర్‌డిలు, ఎపిఒలు పాల్గొన్నారు.

## ఒంగోలులో ప్రకాశం బాలోత్సవం

- ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహణ
- పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

ప్రకాశం బాలోత్సవం కార్యక్రమం ఫిబ్రవరి 7,8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు లక్ష్మీనారాయణ, కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రకాశం బాలోత్సవ కమిటీ సమావేశం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన సోమవారం వహించారు. ఈ సందర్భంగా అమరావతి బాలోత్సవం కార్యదర్శి యువి. రామరాజు మాట్లాడుతూ విద్యార్థు లలో దాగివున్న సజనాత్మకతను వెలికి తీయటం, సెల్‌ఫోన్‌కి అలవాటు పడకుండా చూడడానికి బాలోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం ప్రకాశం జిల్లాలో దాతలు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు అందరి సహకారంతో 48 అంశాలలో 4000 మంది విద్యార్థులతో బాలోత్సవం నిర్వహించామన్నారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు బి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల అభివద్ధి కోసం పెద్దలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాలోత్సవాలలో 55 అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు జనవరి 8వ తేదీ నాటికి ఎంట్రీ ఫారమ్స్ ఇస్తామన్నారు. బాలోత్సవ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. వీరాంజనేయులు మాట్లాడుతూ బాలోత్సవంలో సైన్స్‌కు సంబంధించిన అంశాలు ఉంటాయన్నారు. బాలోత్సవ కోశాధికారి ఎస్.రవి మాట్లాడుతూ ఈ బాలోత్సవం చాలా ఖర్చుతో కూడుకున్న పని, దాతలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ సభ కమిటీ ఆఫీస్ బేరర్లు సిహెచ్.వినోద్, వి.బాలకోటయ్య సిహెచ్. జయప్రకాష్, ఆర్.సురేష్, జి. ఉమా మహేశ్వరి, సంధ్య, యు.భాస్కర్, దామా శ్రీనివాసులు, బి.తిరుపతయ్య, డిఎల్.ప్రసాద్, బివి.రామన్, జి.శేషయ్య, వాసవీ రంగనాథ్, నాయుడు మాల్యాద్రి, కె.శ్రీనివాసరావు కొప్పర్తి శ్రీను, కోటేశ్వరరావు, జి.హరిబాబు, కాట్రగడ్డ నరసింహారావు, నారాయణ పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి కృషి : ఎస్‌పి

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

అర్జీ దారులతో మాట్లాడుతున్న ఎపి తుషార్ డూడి

ప్రజలు తమ సమస్యలపై ఇచ్చిన అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. అనంతరం వారి వద్ద నుంచి అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్క రించాలని ఆదేశించారు. అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి నివేదించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర సమస్యలపై మొత్తం 46 మంది అర్జీలు అందజేసినట్లు ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్, పిజిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి సిఐ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

అర్జీదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వరకుమార్, లోకేశ్వర రావులతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని ఆడిటింగ్ చేస్తారని తెలిపారు. అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షిస్తానని, అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి ఉన్న కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 255 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ వెంకట మురళి

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

అర్జీలు స్వీకరిస్తున్న బాపట్ల కలెక్టర్ వెంకట మురళి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతప్తి చెందేవిధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాసమస్యలపై వచ్చిన అర్జీలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన రీఓపెన్ అర్జీలకు పరిష్కారం చూపుతున్నారని, ఫీడ్ బ్యాక్ బాగాలేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో పభుత్వం జిల్లాల వారీగా ర్యాంకింగ్ ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలు పరిష్కరించి వాటిని స్క్రీన్‌పై అప్లోడ్ చేయాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. అర్జీలను పరిష్కరించడంలో ఆలసత్వం చేస్తే వారి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో వచ్చిన అర్జీదారులను గౌరవిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను పూర్తిస్థాయిలో విశ్లేషించుకుని పరిశీలించాలన్నారు. గహ నిర్మాణ శాఖ హౌస్ హోల్డ్ సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, గహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా తదితరులు పాల్గొన్నారు.